: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified


గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 సంచిక : 13 25-12-2023 పుటలు : 4


## మంచిమాట

What I have Known with respect to myself, h tendered much to lessen my admiration and my contempt of others.

నన్ను నేను తెలుసుకోగలిగిన తర్వాత
ఆత్మస్తుతి, పరనింద మానుకున్నాను.

- జోసెఫ్ ప్రేస్లీ

## 27న ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లకు సంబంధించిన ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాలకు ఈ నెల 27వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని, ఏపీఐసెట్ లో అర్హులైన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. బుధవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేసారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణాలలో ఎంబీఏ, ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాలకు సంబంధించి ఏపీఐసెట్ 2023 లో అర్హత సాధించిన అభ్యర్థులని అన్నారు. రెగ్యులర్, ఈ డబ్ల్యూ ఎస్, సెల్ఫ్ సపోర్టింగ్ కేటగిరిలలో పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం ప్రాంగణంలో ఎంబీఏ 11 సీట్లు, ఎంబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ 18 సీట్లు, ఎంసీఏ 8 సీట్లు ఉన్నాయన్నారు. కాకినాడ ప్రాగణంలో ఎంబీఏ 24, ఎంసీఏ 17 సీట్లు ఉన్నాయని, తాడేపల్లిగూడెం క్యాంపస్ లో ఎంబీఏ 21 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్టులతో స్పాట్ అడ్మిషన్స్ కు హాజరుకావలెనని, అడ్మిషన్ నిర్ధారణ అయిన వెంటనే ఫీజు చెల్లించాలని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కు సంబంధించిన మరిన్ని వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్ www.aknu.edu,in ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు.

# నన్నయలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

## యువత తలుచుకుంటే అన్ని సాధ్యమే : వీసీ పద్మరాజు



- నన్నయ యూనివర్సిటీలో మెగా జాబ్ మేళా
- రాజానగరం యువతకు భవిత కల్పించడమే మా లక్ష్యం.
- జక్కంపూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్.
- సీతానగరం మండలం, కోరుకొండ మండలంలో మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు.
- ఉద్యోగమేళాలో ఉద్యోగం సాధించిన యువతకు ఆఫర్ లెటర్స్ అందజేత.
- ప్రముఖుల సమక్షంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు
- ఉద్యోగమేళాలో పాల్గొన్న 40 ప్రముఖ కంపెనీలు...
- తరలివచ్చిన యువత.
- ఉద్యోగ మేళలో పాల్గొన్న వారందరికీ భోజన ఏర్పాట్లు...
- వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,గణేష్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా.

గురువారం రాజానగరం మండలం నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా మరియు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగ రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాకార్యక్రమం నిర్వహించారు.చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత భారీసంఖ్యలో జాబ్ మేళా కార్యక్రమాని కి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాజనగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాజనగరం నియోజకవర్గంలో ప్రతి ఏడాది ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి దినోత్సవం వేడుకలను భారీ స్థాయిలో నిర్వహిస్తామని అందులో భాగంగా ప్రతి ఏడాది మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదవారికి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో గడపగడపకి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లభించక అనేకమంది ఇబ్బంది పడుతున్న తరుణంలో రాజానగర యువత ప్రగతి బాటలో నడవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జయంతి రోజున వినూత్నమైన ఆలోచనతో సోదరుడు జక్కంపూడి గణేష్ నేతృత్వంలో మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.

మానవత్వం ఉన్న నేతగా జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే రాష్ట్ర ప్రజలందరి మన్ననలు అందుకుంటున్నారని,రాజకీయాలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలుచేస్తు,పేదల పెన్నిధిగా, రాష్ట్రాభివృద్ధికి అంకితమైన నేతగా సీఎం జగన్ పనిచేస్తున్నారాన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వరాలతో చిరకాలం వర్ధిల్లాలని,ఈ రాష్ట్రానికి జగనే మళ్లీ సీఎం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని అన్నారు.

దివంగత నేతలు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి,జక్కంపూడి రామ్మోహన రావు,కృషితో ఈ ప్రాంతంలో నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పాటు అయిందని విసి కె.పద్మారాజు గారు నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.

వివిధ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించా లనే లక్ష్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసి ప్రతి నియోజకవర్గంలో స్కిల్ సెంటర్ ను ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు.

నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను పెంపొదించే విధంగా జక్కంపూడి రామ్మోహన రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామన్నారు.

కలవచర్ల గ్రామంలో 104 ఎకరాలలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ సీఎం చేతులుగా వర్చువల్ గా భూమి పూజ కార్యక్రమం జరిగిందని త్వరలోనే వాటి పనులు ప్రారంభిస్తామన్నారు.

కోరుకొండ మరియు సీతానగరం మండలంలో మహిళల కోసం ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ సందర్భంగా నన్నయ యూనివర్సిటీ వి.సీ కె.పద్మరాజు మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అందుకు ప్రణాళిక నైపుణ్యత అనేవి ఎంతో అవసరమని నిరుద్యోగ యువత ఆ దిశగా అడుగులు వేసి పెంపొందించు కోవాలని ఆయన సూచించారు.

భారతదేశంలో ప్రతి రంగంలోనూ అనేక వేల ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ అందుకు అవసరమైన నైపుణ్యత అభ్యర్థులకు లేకపోవడం వలన అనేక సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని ఆ విషయాన్ని యూనివర్సిటీ స్థాయిలోనే గుర్తించి అందుకు అవసరమైన అభ్యర్థులకు స్కిల్స్ పెంపొందించే విధంగా కృషి చేస్తామన్నారు.


విద్యార్థుల భవిష్యత్తు కోసం,యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా వీ.సీ తెలియజేశారు

ఈ సందర్భంగా జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉభయ గోదావరి జిల్లాలోని ఎన్నడూ లేని విధంగా మెగా జాబ్ మేళాను నిర్వహించామని,రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అనంతరం ప్రముఖుల సమక్షంలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖుల సమక్షంలో కేక్ ని కట్ చేశారు.ఉద్యోగమేళాలో ఉద్యోగం సాధించిన యువతకు ప్రముఖులు చేతుల మీదుగా ఆఫర్ లెటర్స్ అందజేశారు.ఈ ఉద్యోగ మేళాలో 3643 మంది పాల్గొంటే 831 మంది ఉద్యోగ ఆఫర్ లెటర్స్ అందించారు.

ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ జి. సుధాకర్,యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.బి.జగన్మోహన్ రెడ్డి, వివిధ కంపెనీల హెచ్.ఆర్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## అక్షర క్రిస్మస్

బాధాతప్త హృదయాలకు బ్రతుకు మీద ఆశల్ని, భవిష్యత్తు మీద నమ్మకాన్ని కలిగించిన కరుణామయునికి కృతజ్ఞతయే క్రిస్మస్ పండుగ. అపారమైన కరుణ, క్షమాగుణం, అనిర్వచనీయమైన ప్రేమబంధం బైబిల్ కథల్లో నిక్షిప్తమై ఉన్నాయి. జీసస్ బోధనల్లో అంతర్లీనమైన విషయాలు ఆయన నడయాడిన ప్రాంతంలోని పాత్రలు ఎన్నో కథలుగా సంభాషణ రూపంలో, ప్రశ్న జవాబుల పద్ధతిలో మనకు తారసపడతాయి. ఏ దేశంలో ఏ మత గ్రంథాల్లోని సారమైనా కథల రూపంలో మనిషి అనువర్తింప చేసుకునేలా అందించబడ్డాయి. వాటి ద్వారానే మనిషి తనను తాను నిర్మించుకుంటాడు. ప్రతి మనిషికి తన ఆలోచనలే అతని ఆచరణలు. అవే చరిత్రలో మనిషి స్థానాన్ని నిర్ణయిస్తాయి.

సేవ, దాతృత్వం గురించిన కథలు బైబిల్ లో చాలా కనిపిస్తాయి. సేవా గుణం మనిషిలోని గొప్పతనమైతే కాదు. బాధ్యత! అది మనిషిగా కనీస బాధ్యత! సమాజమే పట్టనట్టు బతకడం కాదు. చెడు కనిపించగానే పారిపోవటమూ కాదు. ధైర్యంగా నిలబడటం, ఎదురొడ్డి పోరాడటం. సాహసికుల్నే భగవంతుడు ఇష్టపడతాడని బైబిల్ చెబుతోంది. గొప్ప గొప్ప పనులు చేయాలన్న ఆలోచనలే లేకపోతే మనిషికి తన మీద తనకున్న విశ్వాసంలోనే లోపం ఉన్నట్లని హెచ్చరించింది.

బలమైన సంకల్పాలు ప్రతికూలాల్ని అనుకూలంగా మార్చుకునే నైపుణ్యాలను పెంపొందించే కొన్ని సూచనలు చాలా కథల్లో కనిపిస్తాయి. నేహేమ్యా ఒక బానిస సంతానం. కానీ అంకిత భావంతో చక్రవర్తి అభిమానాన్ని పొంది పూర్వీకుల పట్టణంలో ప్రజల్ని సమైక్యపరచి తొంభై ఏళ్ల శిథిల ప్రాకారాన్ని యాభై రెండు రోజుల్లో పూర్తి చేసిన సందర్భంలో ఒక బానిస గొప్ప పునర్నిర్మాణానికి ఎంత సంకల్ప శక్తితో గొప్ప లక్ష్యాన్ని పూర్తి చేశాడో అవగతమవుతుంది.

తెలుసుకోవాలనే మనసు ఉండాలి కానీ ప్రపంచమే పెద్ద విశ్వవిద్యాలయం. మన ప్రకృతే మనకు గురువు. జ్ఞానమనే తలుపుల్ని మూసేసుకొని చీకట్లో బ్రతికేస్తూ వెలుతురు లేదని రోధిస్తే ఏం ప్రయోజనం. జీసస్ పడవ ప్రసంగంలో చెప్పిన కథలో రైతు చల్లిన విత్తనాలు రహదారి మీద, బండమీద, సారవంతమైన నేల మీద పడ్డాయి. రహదారి మీద బండమీద పడ్డవి పండవు కదా! వాటి వల్ల ఉపయోగం లేదు. నేల మీద పడ్డవి పంటనిచ్చినట్లుగానే మనం మంచినే నేరుగా హృదయం లోకి తీసుకోవాలని, అప్పుడే బ్రతుకులో సాఫల్యాల పంటలు పండుతాయనే సందేశాన్ని ఆ కథ మనకు అందిస్తుంది.


లక్ష్య శుద్ధి ఉన్నప్పుడు, ఆశయాలు బలమైనవైనప్పుడు వయసును అధిగమించవచ్చని, ప్రకృతిని లొంగదీసుకోవచ్చని సందేశాన్నిచ్చే కథలున్నాయి. ధార్మిక గ్రంథాలు ఇచ్చే సందేశాన్ని హృదయంలోకి తీసుకొని ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే శాంతి, సమాధానం, విజయం, సంతృప్తి వంటివి మన సొంతమవుతాయనేది గుర్తుపెట్టుకోవాల్సిన ముఖ్యమైన విషయం.

# నన్నయలో జాతీయ గణితశాస్త్ర దినోత్సవం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని మరియు జాతీయ స్థాయి ఆన్లైన్ క్విజ్ ను నిర్వహించారు. జాతీయ స్థాయి ఆన్లైన్ క్విజ్ ను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించి శ్రీనివాస రామానుజన్ ఔన్నత్యాన్ని తెలియజేసారు. నేటి యువత శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. అన్ని శాస్త్రాలు గణితశాస్త్రంతో ముడిపడి ఉన్నాయని, గణితశాస్త్రం యొక్క ప్రాధాన్యాన్ని యువతకు తెలియజేసి, గణితశాస్త్ర విభాగాన్ని మరింత పటిష్ఠపరచాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ దేశంలోని గణితశాస్త్ర అభిలాషులకు క్విజ్ పోటీ నిర్వహిస్తున్న ప్రోగ్రామ్ కన్వీనర్ డా.టి.హైమావతిని వీసీ అభినందించారు. జాతీయ స్థాయి ఆన్లైన్ క్విజ్ పోటీలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 876 మంది అభ్యర్థులు హాజరై తమ ప్రతిభను కనపరిచారు. వీటిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ-సర్టిఫికెట్ లను అందించనున్నారు. అలాగే డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు రామానుజన్ గొప్పతనాన్ని, గణితశాస్త్రానికి ఆయన చేసిన కృషి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, నేషనల్ లెవిల్ ఆన్లైన్ క్వీజ్ కన్వీనర్ డా.టి.హైమావతి, టి.శ్రీనివాసరావు, డా.వి.మల్లిప్రియ, కె.వి.ఎం.వరకుమార్, జి.అశోక్, కె. గీతాలక్ష్మీ, డా.ఎల్.సుజాత తదితరులు పాల్గొన్నారు.



గణితశాస్త్ర జాతీయ స్థాయి ఆన్లైన్ క్విజ్ పోటీలను ప్రారంభిస్తున్న వీసీ




Srinivasa Ramanujan@1729

The man who knows infinity

"అనంతాన్ని తెలిసిన మనిషి"

## కాకినాడ క్యాంపస్ లో సెమీ క్రిస్మస్




ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు క్యాంపస్ విద్యార్థులచే సెమీ క్రిస్మస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీ, డా.రికీ గూటం ప్రధానవక్తగా పాల్గొని ప్రపంచం మొత్తం ఎక్కువ సంతోషం తో సంబరాలు నిర్వహించే పండుగలలో క్రిస్మస్ ఒకటి అని ఈ యొక్క క్రిస్మస్ ప్రేమని శాంతిని సుఖసంతోషాలను అందరికీ అందించాలని ముఖ్యంగా విద్యార్థులకు విద్య ఉన్నత పరమైన రాబోవు కాలంలో వారు అధిరోహించే గొప్ప కార్యాలను ఆ దేవుడు ఎప్పుడు ఆశీర్వదిస్తాడని విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా డా. ఎన్.దినకర్ , ఎం.సత్య ప్రకాష్, డా.శ్రీధర్ మోసెస్ దాసరి, డా. అజయ్ రతన్, డా.నాని బాబు తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు సంగీత విభావరి మరియు స్కిట్లు ఎంతగానో ఆకర్షించాయి.

## గైట్‌లో పరిశోధనలపై జాతీయ సదస్సు



గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో బహుళ విభాగాల పరిశోధన, ఆవిష్కరణలు అనే అంశంపై శుక్రవారం అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. వల్లీమాధవి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు హాజరై మాట్లాడారు. నైపుణ్యాలతోనే మెరుగైన ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అవిజోల్ టెక్నాలజీ సిఇఒ పవన్ చెలమలశెట్టి మాట్లాడుతూ ప్రతి ఏడాదీ గ్రాడ్యుయేట్ సాధించిన విద్యార్థుల్లో ఉద్యోగ అవకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయన్నారు. ఈ సదస్సులో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ పిఎంఎంఎస్.శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గణితశాస్త్ర దినోత్సవం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు భారతీయ గణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని గణిత శాస్త్ర విభాగం వారు నేషనల్ మ్యాథ్స్ డే ని నిర్వహించారు. గణిత శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ ప్రశాంతి శ్రీ పాల్గొన్నారు. భరతఖండం గణిత శాస్త్రానికి సంబంధించి ఎన్నో ఆవిష్కరణ చేసింది అని ఆర్యభట్ట, భాస్కర్ 2, బ్రహ్మగుప్త వంటి వారి అడుగుజాడలలో శ్రీనివాస్ రామానుజన్ కూడా ఎన్నో గణిత పరమైన ఆవిష్కరణలు చేశారని ప్రస్తుతం మనం ఈ సిద్ధాంతాలను ఆధునిక ప్రపంచంలో కూడా సాంకేతిక పరిజ్ఞానంలో ఉపయోగిస్తున్నామని, అటువంటి మహోన్నత వ్యక్తినీ స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణిత శాస్త్రంలో మరిన్ని ప్రయోగాలు చేసి ఉన్నత స్థానాల్లో అధిరోహించవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగం అధ్యాపకులు సిహెచ్ స్రవంతి దుర్గాభవాని మరియు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ విజయశ్రీ, ఎస్తేర్ రాణి మరియు విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.






## నన్నయలో యూత్ క్రిస్మస్ వేడుక

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య కె. పద్మరాజు మాట్లాడుతూ బైబిల్ లోని యువతకు ఎన్నో గొప్ప సామెతలు ఆదర్శ సూచనలు ఉన్నాయని తెలియజేశారు. చీమలను చూసి క్రమశిక్షణ, పనిలో నిబద్ధతలను నేర్చుకోవాలని బైబిల్ లోని సామెతలను ప్రస్తావిస్తూ ఉపన్యసించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ మాట్లాడుతూ తన బాల్యంలో గ్రామీణ ప్రాంతాలలో జరిగే క్రిస్మస్ వేడుకలను గుర్తు చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఆనందంగా జరుపుకునే వేడుక క్రిస్మస్ అని తెలియజేశారు. స్టూడెంట్ కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మానవులకు కావలసిన నిజమైన ఆనందం పాప పరిహారముతోనే సాధ్యమవుతుందని అన్నారు. మానవుల పాప పరిహారార్థమై దేవుడు మానవుడుగా భూమిపై జన్మించి, సిలువలో రక్తం చిందించి మరణించి, తిరిగి లేచి పరమునకు ఆరోహణమయ్యారని తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ క్యాంటీన్ కట్ చేసి క్యాండిల్ సర్వీస్ చేస్తూ ఆరాధించారు. దీనిలో యూనివర్సిటీ క్వాయర్ టీమ్ క్రిస్మస్ గీతాలాపనలు, క్రిస్మస్ నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎ క్రిస్మస్ కెరోల్




**- చార్లెస్ డికెన్స్**

నువ్వు నువ్వు మీసాల నూతన యవ్వనంలో రాసిన స్కెచెస్ బై బాజ్ నుంచి బెస్ట్ సెల్లింగ్ రచయిత చార్లెస్ డికెన్స్ (1812-1870) రచయితగానే కాదు, పత్రికా సంపాదకునిగా తన నవలల్లోని నాటకీయమైన భాగాలను రంగస్థలం మీద హావ భావ యుక్తంగా నటించి అశేష ప్రేక్షకులను అలరించాడు. ఇంగ్లీష్ సాహిత్య చరిత్రలో అత్యంత జనరంజకమైన రచయిత డికెన్స్. ఎప్పటికీ ఆయనను చదవని పాఠకులుండరు. రావిశాస్త్రి గారి అభిమాన రచయిత. పేదల పక్షపాతి.

ఎ క్రిస్మస్ కేరోల్ పూర్తి పేరు ఎ క్రిస్మస్ కేరొల్ ఇన్ ప్రోస్,బీయింగ్ ఎ గోస్ట్ స్టోరీ ఆఫ్ క్రిస్మస్. 1843లో తొలిసారి అచ్చయింది. ఈ పుస్తకం కెరోల్స్, క్రిస్మస్ ట్రీస్ వంటి సంప్రదాయాలలో మార్పులను గురించి బ్రిటిష్ వాళ్ళు ఆలోచించుకుంటున్న కాలమది. అప్పటికే వాషింగ్టన్ ఇర్వింగ్,డగ్లస్ జెరాల్డ్ ల క్రిస్మస్ కథలను చదివిన డికెన్స్ కొత్తగా ఏదో రాయాలనుకున్నాడు. అప్పటికే మూడు క్రిస్మస్ కథలు కూడా రాశాడు.

నిరుపేదలు, అన్నార్తులుగా ఉన్న వీధి బాలల కోసం నడుపుతున్న ఫీల్డ్ లేన్ రాగ్డ్ స్కూల్ ను సందర్శించినప్పుడు ఐడియా తట్టింది. అక్కడ పిల్లల పరిస్థితి జంతువుల కన్నా హీనంగా ఉంది. వాళ్లకోసం వచ్చిన నిధులను కాజేసేవారే అందరూ. ఇలాంటి స్వార్థపరులలో మార్పు వస్తే ఎలా ఉంటుంది. పాపుల నిష్కృతి పొందగలిగిన పద్ధతి ఇదే కదా. అవును ఇదే క్రిస్మస్ సందేశం.

19 డిసెంబర్ 1843 నాడు ప్రచురితమైన ఈ కథ క్రిస్మస్ నాటికి మొదటి ఎడిషన్ పూర్తిగా అమ్ముడుపోయింది. 1844 నాటికి 13 ఎడిషన్లు అచ్చయింది. నిజానికి ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇది ఎప్పుడు అవుట్ ఆఫ్ ప్రింట్లో లేదు. ఇంచుమించు ప్రపంచ భాషలన్నింటిలోకి అనువాదం అయింది.ఇది ఎన్ని సార్లు రంగస్థలం మీద ప్రదర్శింపబడిందో, మరి ఎన్నిసార్లు సినిమాగా వచ్చిందో ఎవరికి స్పష్టంగా తెలియదు. 2009లో క్రిస్మస్ కెరోల్ కథతో సినిమా వచ్చింది.హాస్య నటుడు జిమ్ క్యారీ అందులోని ప్రధాన పాత్ర స్క్రూజ్ గా కనిపించి అలరించాడు. ఇది కాక డికెన్స్ రాసిన ది చైమ్స్, ది క్రికెట్ ఆన్ ది హార్ట్, ది బ్యాటిల్ ఆఫ్ లైఫ్ కూడా క్రిస్మస్ సందర్భంగా రాసిన పుస్తకాలే.

**- పి.జెస్సీ ఏంజలినా**

## అలుమ్ని అధ్యక్షులు గాదె కిషోర్ కుమార్తె వివాహానికి హాజరైన వీసీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనూరా అలుమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ గాదె కిషోర్ కుమార్తె వసుధ, నగేష్ ల వివాహ కార్యక్రమానికి వీసీ ఆచార్య కె. పద్మరాజు దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సైకాలజీ విభాగాధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## నన్నయవర్సిటీకి యూనియన్ బ్యాంక్ ట్రాక్టర్ బహూకరణ



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బోటనీ విభాగం మరియు ఆక్వాకల్చర్ పరిశోధన అభివృద్ధి కొరకు యూనివర్సిటీ క్యాంపస్ లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ట్రాక్టర్ ను బహూకరించారు. గురువారం యూనివర్సిటీ క్యాంపస్ లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా వీసీ ఆచార్య కె.పద్మరాజు ట్రాక్టర్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ట్రాక్టర్ ను డ్రైవ్ చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ (డి.జి.ఎం) పి.కృష్ణయ్య, సి.ఎ.జి.హెడ్ నాగేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ ఎం.ఫణి కిషోర్ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ యూనివర్సిటీలోని బోటనీ విభాగం మరియు ఆక్వాకల్చర్ విభాగాల పరిశోధన అభివృద్ధి కొరకు రూ.10 లక్షల విలువైన ట్రాక్టర్ ను, రోటవేటర్, టూవీల్ ట్రక్ ను, వ్యవసాయ పనిముట్లను సమకూర్చారని తెలియజేసారు. భవిష్యత్ లో విశ్వవిద్యాలయ అభివృద్ధి మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




యూనివర్సిటీలో ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న వీసీ పద్మరాజు

## కాకినాడలో ఓటర్ల చైతన్య కార్యక్రమం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు జిల్లా కలెక్టర్ వారి సూచనల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఓటర్ల జాబితా ఓటర్ల నమోదు మరియు ఎన్నికలలో ఓటు వేయుటపై అవగాహన మానవహారం నిర్వహించుట ఏర్పటకు అచ్చంపేట సెంటరు నుండి బైక్ లపై సర్పవరం జంక్షన్ కు ర్యాలి నీ ఎం ఎస్ ఎన్ క్యాంపస్ జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యాపకులు మరియు విద్యార్థులచే బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.శ్రీదేవి, డా. హరిబాబు, డా. జోసఫ్ స్టీఫెన్, డా. అప్పారావు మరియు క్యాంపస్ విద్యార్థులు పాల్గొని సర్పవరం జంక్షన్ లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు.







డా.రాజు కు పి.డి.ఎఫ్.అందిస్తున్న వీసి

## పోస్ట్ డాక్టోరల్ పూర్తిచేసిన నన్నయ సహాయాచార్య

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ నందు భౌతిక శాస్త్రవిభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డా. కె.వి.ఎస్.ఎన్.రాజు పోస్ట్ డాక్టోరల్ ఫెలో (పిడిఎఫ్) ప్రోగ్రామ్ ను పూర్తిచేసారు. కర్ణాటక రాష్ట్రం మంగళూరులోగల శ్రీనివాస యూనివర్సిటీ నందు భౌతిక శాస్త్ర విభాగంలో ద్రవ స్ఫటికాల యొక్క కాంతి మరియు విద్యుత్ ధర్మాలపై పరిశోదన చేసి పత్రాలు సమర్పించి పి.డి.ఎఫ్. ఘనత సాధించారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. పద్మ రాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ కె.వి.ఎస్.ఎన్.రాజుని అభినందించారు. పరిశోధన రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని,విద్యార్థులను పరిశోధన రంగంలో ప్రోత్సాహించాలన్నారు. సి.డి.సి. డీన్ ప్రొఫెసర్ కె.శ్రీరమేష్, డీన్ - విద్యా వ్యవహారాల ప్రొఫెసర్ పి.సురేష్ వర్మ, తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. అశోక్ అభినందనలు తెలియజేసారు. పరిశోధన రంగంలో ఉన్నత శిఖారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. క్యాంపస్ లోని అధ్యాపక సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసారు.

# వెయిట్ లిఫ్టింగ్ పోటీల విజయోత్సవ అభినందన



ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ పోటీలు ఎంతో విజయవంతం జరిగాయని, నన్నయ విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులందరికీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందనలు తెలియజేసారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులను, అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని ఉద్దేశించి వీసీ మాట్లాడారు. 11 రాష్ట్రాల్లో 90 విశ్వవిద్యాలయాల నుండి 800 మంది వెయిట్ లిఫ్టర్స్, కోచ్, సహాయకులు, రిఫరీస్, టీమ్ మేనేజర్స్ మొత్తం వేయి మంది నన్నయ ప్రాంగణంలో నాలుగు రోజులు పాటు తమ ప్రతిభను చూపించి ఆనందంగా తిరిగి వెళ్లారని చెప్పారు. విజయవంతంగా పోటీలు నిర్వహించిన నన్నయ యూనివర్సిటీ పేరును 11 రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలు స్మరిస్తున్నాయని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఔన్నత్యానికి ప్రతీకగా ఈ పోటీలు నిలిచాయన్నారు. ప్రారంభోత్సవ సభకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, క్రీడా ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఆర్థికంగా హార్దికంగా సహకరించిన జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ, గైట్ విద్యాసంస్థలు, ఆదిత్య విద్యాసంస్థలు, శ్రీప్రకాష్ విద్యాసంస్థలు, రోటరీ వారికి, మీడియా మిత్రులకు, విశ్వనాథం భాస్కరరామ్, బడేటి వెంకటరామయ్య, జె.ఎన్.టి.యు.కె. పీడీ డా.శ్యామ్ కుమార్, దొరబాబు, ఏఐయు అబ్జర్వర్ మజర్ ఉల్ కమర్ లను అభినందించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులైన అన్ని కమిటీల వారికి, అధికారులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, ట్రాన్స్పోర్ట్ సిబ్బంది, హాస్టల్స్ సిబ్బందికి ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ మరియు విద్యార్థి వాలంటీర్స్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ వీసీ ఆచార్య కె.పద్మరాజు మార్గదర్శకత్వంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతంగా జరిగాయన్నారు. అన్ని కమిటీలను చక్కగా పర్యవేక్షిస్తూ పోటీలను విజయవంతంగా నిర్వహించారని తెలియజేసారు. విశ్వవిద్యాలయ ఖ్యాతిని మరింత పెంచే విధంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధతో ఇచ్చిన పనిని త్రికరణశుద్ధిగా నిర్వహించారని కృతజ్ఞతలు తెలియజేసారు.



## క్రిస్మస్ తాత!!

పాశ్చాత్యులకు శాంటాక్లాజ్. ఈయన మూడవ శతాబ్దంలో పరిచయమయ్యాడు.డెన్మార్క్ లో సెయింట్ నికోలస్ అనే భక్తిపరుడైన కేథలిక్ బిషప్ ఉదంతమే శాంటాక్లాజ్ సృష్టికి మూలమని చెబుతారు. నికోలస్ నివసించిన ప్రాంతంలో ఒక పేదరైతు తన ముగ్గురు కుమార్తెలకు కట్నాలు ఇచ్చి పెళ్లిళ్లు చేయలేక ఇబ్బంది పడుతున్నప్పుడు నికోలస్ రాత్రి పూట బంగారు నాణాలు ఉన్న మూడు చిన్న మూటలను పైకప్పు నుంచి ఇంట్లోకి జారవిడుస్తాడు. అవి అక్కడ ఆరబెట్టి ఉన్న సాక్సుల్లో పడ్డాయట. అలా జరిగిన సాయం ఆ పేద రైతు కుటుంబంలో ఆనందాన్ని నింపింది. ఇలా లోకంలో మనసున్న మారాజులు రకరకాల సాయాలతో క్రిస్మస్ తాతలయ్యారు.

\- నన్నయవాణి



## క్రిస్మస్ ట్రీ

క్రిస్మస్ ట్రీ సంప్రదాయం మధ్యయుగంలో జర్మనీలో ప్రారంభమైందని చెబుతారు. 18వ శతాబ్దంలో విక్టోరియా రాణి తన రాజభవనంలో క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేయడంతో అది అత్యధికంగా ప్రాచుర్యం పొంది వ్యాప్తి చెందింది. ఆ చెట్టును దీపాలతో అలంకరించింది సంస్కరణోద్యమ పితామహుడైన మార్టిన్ లూథరట. ఏది ఏమైనా చెట్టు ఆనందానికి, సిరి సంపదలకు చిహ్నంగా ప్రపంచంలోని అన్ని నాగరికతలు గుర్తించాయి. ఆ క్రమంలో అది క్రిస్మస్ అలంకరణలో భాగమైంది.దానికి కొన్ని పండ్లను కూడా అలంకరించడం సంప్రదాయం వచ్చింది. చెట్టుకి ఇవ్వటమే తెలుసు. అది పరోపకారానికి చిహ్నం.ఇవ్వటం, ప్రేమించటం, క్షమించటం ప్రధాన అంశాలైన క్రిస్మస్ రోజున క్రిస్మస్ ట్రీ పరోపకారానికి చిహ్నంగా నిలిచింది.

# చైల్డ్ సైకాలజీ కోర్సును సద్వినియోగం చేసుకోండి



చైల్డ్ సైకాలజీ కోర్సు బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న వీసీ పద్మరాజు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పీజీ డిప్లొమా కోర్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ డిప్లొమా కోర్సును ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏడాది కాలపరిమితితో 40 సీట్లతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిర్వహణలో పీజీ డిప్లొమా కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ డిప్లొమా కోర్సు ఎక్కువ డిమాండ్ తో విజయవంతంగా నడపబడుతుందని తెలియజేసారు. ఏదైన డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పీజీ డిప్లొమా కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు జనవరి 8వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ 0883-256611 / 7093008477 నెంబర్లను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.పి.విజయనిర్మల, కోర్స్ కోఆర్డినేటర్ డా. నక్కిన నారాయణ డా. పడాల రాజశేఖర్, డా. సిహెచ్. భవాని పాల్గొన్నారు.

# జానా చంద్రశేఖర్ మృతికి సంతాపం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన జన చంద్రశేఖర్ సంతాప కార్యక్రమాన్ని యూనివర్సిటీ సెమినార్ హాలులో నిర్వహించారు. వీసీ ఆచార్య కె పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్, విశ్వవిద్యాల అధికారులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. చంద్రశేఖర్ విశ్వవిద్యాలయానికి చేసిన సేవలను ప్రస్తావిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in